- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

సోమవారం
17-08-2026

సంపుటి : 01 సంచిక : 146 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 146 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha



03

## రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి..

- ఆరుగురు మృతి
- మాస్కోపై రెండేళ్లలోనే అతిపెద్ద వైమానిక దాడి
- రాజధానిని లక్ష్యంగా చేసుకుని 600 డ్రోన్ల ప్రయోగం
- 1,478 డ్రోన్లు, 9 క్షిపణులను కూల్చివేసినట్లు రష్యా ప్రకటన
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం.. ఎగసిపడ్డ పొగలు
- సుదూర దాడి సామర్థ్యాన్ని మరింత పెంచుకున్న ఉక్రెయిన్
- 1,500 మైళ్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే శక్తి
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మళ్లీ పెరిగిన ఉద్రిక్తత

# అసెంబ్లీలో తేల్చుకుందాం

### విమర్శలు ఆపి కెసిఆర్‌ను సభకు తీసుకురండి

- ఆయన సలహాలు, సూచనలు మాకు కావాలి
- కెటిఆర్, హరీశ్‌రావులకు సిఎం రేవంత్‌రెడ్డి సవాల్
- బిఆర్ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే.. కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపణ
- నిరుద్యోగులు ధర్నాలు చేసి సమయం వృథా చేసుకోవద్దు, మీకు నేనున్నా.. నోటిఫికేషన్లు ఇస్తానని హామీ
- పరకాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సిఎం

సెప్టెంబర్‌లో శాసనసభ సమావేశాలు



పరకాల: -16ఆగస్ట్ (మహాప్రభ

కాంగ్రెస్ ప్రభుత్వానిది సోషల్ జస్టిస్ అయితే, గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది కల్వకుంట్ల ఫ్యామిలీ జస్టిస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వ పాలనపై పదే పదే విమర్శలు గుప్పిస్తున్నారని, సెప్టెంబర్‌లో శాసనసభ సమావేశాలు పెడతా.. మీ పార్టీ అధినేత కెసిఆర్‌ను తీసుకురావాలని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీశ్‌రావులకు సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపైర్చిద్దామన్నారు. ఆదివారం సాయంత్రం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో రూ.484 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రజాపాలన.. ప్రగతి బాట విజయాలత్సవ సభలో ఆయన ప్రసంగించారు. కల్వకుంట్ల కుటుంబం పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రక్త పిపాసిలా పీడించి దోచుకుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మేము చేసిందేమిటో.. -మిగతా 3 లో







## హసీనాను అప్పగించండి

- అప్పుడే మేం భారత్‌కు వస్తాం
- బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ మెలిక
- బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో ప్రకటన
- ఇతర నేరస్తులనూ అప్పగించాలని డిమాండ్

ఢాకా: -16ఆగస్ట్ (మహాప్రభ


ప్రధాని తారిక్ రెహమాన్ ప్రతిపాదిత భారత్ పర్యటనను మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింత డిమాండ్‌తో బంగ్లాదేశ్ ముడిపెట్టింది. అనుకూల వాతావరణం సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఆదివారం ఢాకాలో జరిగిన విలేకరుల సమావేశంలో బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి షాహిదుల్ కరీమ్ -మిగతా 3 లో



03

## కూటమి ప్రభుత్వానికి మద్దతు ఉపసహరించండి'..

- రాహుల్ గాంధీకి జార్ఖండ్ విద్యార్థుల డిమాండ్
- జేఎంఎం కూటమికి కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించాలన్న పిలుపు
- నియామక పరీక్షల అక్రమాలపై 22 రోజులుగా ఆందోళనలు
- ఆగస్టు 20న సీఎం నివాస ముట్టడికి హెచ్చరిక
- హేమంత్ సోరెన్ రాజీనామా చేయాలని డిమాండ్
- పరీక్షల రద్దు, స్వతంత్ర విచారణకు పట్టుబాటు
- 24 జిల్లాల్లో దిష్టిబొమ్మల దహనానికి నిర్ణయం
- డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం కొనసాగింపు



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- 24 గంటల్లో మరింత బలపడే అవకాశం
- ఎనిమిది జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాల హెచ్చరిక
- పిడుగుల వేళ అప్రమత్తంగా ఉండాలని సూచన
- తీరం వెంబడి గంటకు 50 కి.మీ. వేగంతో గాలులు
- భద్రాద్రి, వరంగల్ జిల్లాల్లో గణనీయ వర్షపాతం
- హైదరాబాద్‌లో పొడి వాతావరణం కొనసాగే సూచనలు

హైదరాబాద్, -16ఆగస్ట్ (మహాప్రభ

వాయవ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉన్నదని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఇదే సమయంలో తీరం వెంబడి గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది.

-మిగతా 3 లో

## సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలి



- వందేమాతరాన్ని అవమానించారు
- ఈ దృశ్యాన్ని దేశమంతా చూసింది
- ఇలాంటి చర్యలు సిగ్గుచేటు
- ఆ పార్టీని దేశ ప్రజలు క్షమించరు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం

03

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'వందేమాతరం' గీతాన్ని మధ్యలో నిలిపివేశారంటూ కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశభక్తి గీతానికి అవమానం జరిగిందని ఆరోపిస్తూ, సోనియా గాంధీ సహా కాంగ్రెస్ నాయకత్వం దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'వందేమాతరం'ను అసంపూర్ణంగా వదిలేయడం కోట్లాది భారతీయుల మనోభావాలను దెబ్బతీసిందని ఆయన విమర్శించారు.

# కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర



### హైకోర్టు సాకుతో ఆడబిడ్డల భరోసా ఎత్తివేత

- కౌంటర్ వేయకుండా కావాలనే కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రి, మంత్రుల అవినీతి కేసుల్లో కోట్లు చెల్లించి ప్రైవేట్ న్యాయవాదులను పెట్టుకుంటరు
- కల్యాణలక్ష్మి అంశంలో ఎందుకు కౌంటర్ వెయ్యలే?
- ఆడబిడ్డల కుటుంబాల తరపున కాంగ్రెస్‌ను నిలదీస్తం
- తులం బంగారం అడుగుతున్నందుకే ఎత్తగొట్టే కుట్ర
- నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, -16ఆగస్ట్ (మహాప్రభ

పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు, కుట్రలను అడ్డుకునేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో -మిగతా 3 లో



## ఆత్మరక్షణలో మోదీ-షా!

- అనుకున్నది ఒకటి.. అయిందొకటి
- విద్యార్థులు, విపక్షాల పోరాటంతో వెనుకడుగు
- పార్లమెంట్ సమావేశాల్లో ముఖం చాటేసిన నంబర్ 1, 2
- డీలిమిటేషన్ వంటి కీలక బిల్లులకు కలుగని మోక్షం

న్యూఢిల్లీ, -16ఆగస్ట్ (మహాప్రభ

: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయ్యా యి..చప్పగా ముగిసాయి కూడా. ఈ సమావేశాలు అంతటా (ఒక్క చివరి రోజు తప్ప) హోం మంత్రి అమిత్ షా గైర్హాజరయ్యారు. గైర్హాజర్ అనే కన్నా విపక్షాలకు జడిసి పారిపోయారు, ముఖం చాటేశారు అనడం సబబు. ప్రభుత్వానికి సంబంధించిన ఏ వ్యవహారంలో అయినా కీలక పాత్ర పోషించే వ్యక్తిగా, వాటిని సమర్థించే నేతగా మోదీ తర్వాత స్థానంలో షా కీలకంగా ఉన్నారు. అయితే ఈ సమావేశాల్లో -మిగతా 3 లో



## నేడే సర్ ముసాయిదా

### అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ!


- అందరి లెక్కలు తేలేది అందులోనే
- 73.38 లక్షల ఓట్ల తొలగింపుపై పార్టీల అంచనాలు
- పరిధిలోనే 43 లక్షలు
- శేరిలింగంపల్లిలో అత్యధిక ఓట్లు గల్లంతు

హైదరాబాద్, -16ఆగస్ట్ (మహాప్రభ

ముసాయిదా ఓటర్ల జాబితా రాక కోసం రాజకీయ పార్టీలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా ప్రక్రియ ముగియడంతో పార్టీలన్నీ తొలగింపులో ఉన్న 74 లక్షల ఓటర్లపై ఆందోళనలో ఉన్నాయి. గతంలో ఉన్న ఓటర్లు ఎంత మంది? ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించింది ఎంత మంది? సోమవారం విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉండేది ఎంత మంది? తొలగించే ఓటర్ల సంఖ్య ఎంత? అని లెక్కలు వేసుకుంటున్నాయి. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 73.38 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించే అవకాశం ఉండగా.. అందులో 43 లక్షలు గ్రేటర్ హైదరాబాద్‌లోనే కావడం గమనార్హం.

-మిగతా 3 లో

## మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ ఇంటిపై రెపరెపలాడిన జాతీయ పతాకం



**న్యూఢిల్లీ -16ఆగస్ట్ (మహాప్రభ**
దేశం తన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో జమ్మూ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో హృదయం ఉప్పొంగే దృశ్యం ఆవిష్కృతమైంది. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లష్కరే తొయిబా టాప్ కమాండర్‌గా వ్యవహరిస్తున్న అబిద్ రంజాన్ షేక్ స్వగృహంపై అతని తల్లిదండ్రులు త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. తమ కుమారుడు ఉగ్రవాద బాట పట్టినప్పటికీ, తాము మాత్రం భారతమాత సేవలోనే ఉంటామని, దేశభక్తికి కట్టుబడి ఉన్నామని చాటిచెప్పారు. కాగా, అబిద్ రంజాన్ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ నుండి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు సమాచారం.కాశ్మీర్ లోయలో జరిగిన అనేక ఉగ్రవాద ఘటనలలో ఇతడి ప్రమేయం ఉన్నందున భద్రతా దళాల అబిద్‌ను మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేర్చాయి. అలాగే కాశ్మీర్‌లో స్థానికేతరులపై దాడులకు ఆదేశించినట్లు కూడా అతనికి పేరుంది. ఉగ్రవాది ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ కల్చర్‌లో గల భిన్నంత్వంలోని ఏకత్వానికి ప్రతీకగా నిలిచాయని పలువురు నెటిజన్లు ప్రశంసించారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శాంతియుతంగా జరిగాయి. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా జాతీయ జెండాను ఎగురవేశారు.

## అస్సాం సీఎంను చంపేస్తామని బెదిరింపులు..

**-నలుగురు నిందితులు అరెస్ట్**



**న్యూఢిల్లీ -16ఆగస్ట్ (మహాప్రభ**
అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ను హత్య చేస్తామని బెదిరించిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కోటి రూపాయలు ఇస్తే అస్సాం ముఖ్యమంత్రిని చంపేస్తానని శుక్రవారం ఒక నిందితుడు సోషల్ మీడియా లో ఆఫర్ ప్రకటించాడు. దాంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అస్సాం రాజధాని గువాహటిలోని ఖానాపారా వెటర్నరీ అండ్ అగ్రికల్చరల్ మైదానంలో సీఎం హిమంత బిశ్వశర్మ శుక్రవారం ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమవుతుండగా లైవ్ చాట్ సెక్షన్‌లో నిందితుడు ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడితోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ చాట్‌లో నిందితుడు పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని మోరిగావ్ జిల్లాకు చెందిన అబ్దుల్ ముతలెబ్‌గా గుర్తించారు. అతడికి సహకరించిన అతడి ముగ్గురు స్నేహితులు కటకటాల వెనక్కి వెళ్లారు.

## మురికి కాలువ శుభ్రం చేస్తుండగా బయటపడ్డ బంగారు కడ్డీలు, అరుదైన నాణేలు.

**-విలువ రూ.98 కోట్లు**



**న్యూఢిల్లీ-16ఆగస్ట్ (మహాప్రభ**
బెల్జియంలో అరుదైన ఘటన జరిగింది. ఒక మురికి కాలువలో కార్మికులు శుభ్రం చేస్తుండగా అత్యంత ఖరీదైన బంగారు కడ్డీలు, అరుదైన నాణేలు లభించాయి. వాటి విలువ రూ.98 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఘటన ఇటీవల బెల్జియం, బ్రస్సెల్స్ సమీపంలోని డెండర్‌మోండో ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ఒక బిల్డింగు వద్ద పునరుద్ధరణ, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా కార్మికులు ఒక మురికి కాలువలో దిగి పని చేస్తుండగా, వారికి మొదట కొన్ని నాణేలు లభించాయి. అవి 1 యూరో నాణేలు.ఇవి చాలా పాతకాలం నాటివి అయినప్పటికీ సాధారణమైనవే అని భావించారు. అలా కాలువలో తవ్వుకుంటూ వెళ్తుండగా మరిన్ని నాణేలు దొరికాయి. అలాగే, భారీ ఎత్తున బంగారు కడ్డీలు కూడా లభించాయి. 49 పెద్ద బంగారు కడ్డీలు, బకెట్ నిండా బంగారు నాణేలు, ఇతర అరుదైన నాణేలు లభించాయి. ఇలా భారీ నిధి బయటపడటంతో అక్కడి మేనేజర్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆ బంగారు నిధిని స్వాధీనం చేసుకున్నారు. వాటిని అత్యంత భద్రత కలిగిన ప్రభుత్వ గదికి తరలించి, తాళం వేశారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ నిధికి సంబంధించిన ఫొటోల్ని పోలీసులు, స్థానిక అధికారులు మీడియాకు వెల్లడించారు. వాటి అన్నింటి విలువ రూ.98 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ నిధులు దొరికిన బిల్డింగ్ సీఏడబ్ల్యూ ఊస్ట్-వ్లాండెరెన్ అనే చారిటీ సంస్థకు చెందిందని అధికారులు అన్నారు. ప్రస్తుతం ఇక్కడ నిధి దొరికింది అనే సమచారం బయటకు రావడంతో ఈ ప్రాంతంలో ఇతరులు తవ్వకాలు చేపట్టే అవకాశం ఉంది. అందుకే ఈ ప్రాంతం చుట్టూ కంచె ఏర్పాటు చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక్కడ ఎవరూ తవ్వకాలు చేపట్టకూడదని, లోపలికి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్మాణ స్థలం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎల్పీజీ ఉత్పత్తి పెంచండి..


**చమురు కంపెనీలకు టార్గెట్ విధించిన కేంద్రం**



**న్యూఢిల్లీ -16ఆగస్ట్ (మహాప్రభ**
ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. గృహ, ఎల్పీజీ వాణిజ్య సిలిండర్లు లభించడం కష్టమైపోయింది. బ్లాక్ మార్కెట్‌లో డబుల్, ట్రిపుల్ రేట్లు పెట్టి కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. ఈ టార్గెట్ చాలా పెద్దది.గత మార్చితో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి ఇది రెట్టింపుకంటే ఎక్కువ. అలాగే, ప్రస్తుతం దేశంలో ఒక రోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. అయితే, ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధి మూసి ఉండటంతో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ముడి చమురు భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలో ఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే. వీటికి రోజుకు 31,470 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాల్సిందిగా కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రైవేటు రిఫైనరీలలో అత్యధికంగా ఎల్పీజీ ఉత్పత్తి చేసే సామర్థ్యం రిలయన్స్ సంస్థకు ఉంది. ఈ సంస్థ రోజుకు 18,000 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలదు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిఫైనరీలో ఏడాదికి 33 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయగలదు. ఆ తర్వాత కోచిలోని బీపీసీఎల్ సంస్థ 4,800 టన్నులు, రష్యాకు చెందిన నయారా ఎనర్జీ సంస్థ 4,480 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. ఈ మూడు కంపెనీలు కలిపి 27,280 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో 33.2 మిలియన్ టన్నుల ఎల్పీజీ వినియోగమైంది. అంటే, రోజుకు సగటున 91,000 టన్నులు. వీటిలో 13.1 మిలియన్ టన్నుల ఎల్పీజీ దేశీయంగా ఉత్పత్తి అయితే, మిగిలిన 21.3 మిలియన్ టన్నుల ఎల్పీజీని విదేశాల నుంచి దిగుమతి చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి దేశంలో చమురు ఉత్పత్తి, వినియోగంపై సమీక్ష జరుపుతుంది. దీనికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది.

# గంగా నదిలో పెరిగిన నీటి ప్రవాహం..


**బోటు సర్వీసులు రద్దు చేసిన ప్రభుత్వం**



**న్యూఢిల్లీ -16ఆగస్ట్ (మహాప్రభ**
యూపీ, వారణాసి పరిధిలోని గంగానదిలో నీటి ప్రవాహం భారీగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నదిలో బోటు సర్వీసుల్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. భారీ నీటి ప్రవాహాన్ని, సందర్శకుల క్షేమాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు వాటర్ పోలీస్ ఉన్నతాధికారులు ఏసీపీ దశాశ్వమేధ, డా.అతుల్ అంజాన్ త్రిపాఠిలు ప్రకటన జారీ చేశారు. బోటు నిర్వాహకులకు దీనిపై తగిన సూచనలు చేశారు.బోటు సేవల్ని నిలిపివేయడంపై అధికారులు మీడియాకు వివరించారు. శనివారం ఉదయం నాటికి గంగానదిలో 64.70 మీటర్ల నీళ్లున్నాయి. ఈ నీళ్లు గంటలకు 6 సెంటీమీటర్ల మేర పెరుగుతున్నాయి. ఇది ప్రమాదకరమైన లోతు. నీటి ప్రవాహం కూడా ఎక్కువగానే ఉంది. వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బోట్లు నడపడం అంత శ్రేయస్కరం కాదు. అందుకే బోటు సర్వీసుల్ని వెంటనే నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అందరు బోటు ఆపరేటర్లకు కూడా ఈ అంశంపై ఆదేశాలు జారీ చేశారు. సందర్శకులు కూడా నీటి లోపలికి వెళ్లకూడదని సూచించారు. అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో అధికారులు అక్కడి నీటి ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తున్నారు. సందర్శకుల రక్షణ కోసం తగిన సూచనలు చేస్తున్నారు. వారి క్షేమమే తమ మొదటి కర్తవ్యమని అధికారులు వివరించారు. బోటు నిర్వాహకులు తమ ఆదేశాల్ని కచ్చితంగా పాటించాలని కోరారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకు ఈ నిర్ణయం అమలవుతుందన్నారు. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా ఒడిశా సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. ఒడిశాకు ఏకంగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఒడిశాతోపాటు ఏపీలోని ఉత్తర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగష్టు 16-18 వరకు వర్షాలు పడతాయని తెలిపింది.

# అమెరికాలో వరుస కాల్పుల కలకలం..

**నిందితుడు సహా ఆరుగురు దుర్మరణం..!**



**న్యూఢిల్లీ -16ఆగస్ట్ (మహాప్రభ**
అమెరికాలో వరుస కాల్పుల ఘటనలు కలకలం రేపాయి. కెంటకీ రాష్ట్రం లోని లెక్సింగ్టన్ లోగల ఓ పార్కులో జరిగిన ఈ కాల్పుల్లో ఐదుగురు మృతిచెందారు. మృతుల్లో 16 ఏళ్ల బాలుడు సహా నలుగురు పెద్దలు ఉన్నారు. మరో 13 ఏళ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. తొలుత ఓ నివాసంలోకి ప్రవేశించిన దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ముగ్గురు మృతిచెందారు.అనంతరం అక్కడి నుంచి పరారై మరో ఇంటికి వెళ్లి కాల్పులు జరపడంతో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత సమీప అటవీ ప్రాంతంలో మరో మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు పాల్పడినట్లు అనుమానిస్తున్న 39 ఏళ్ల చాడ్ హిక్‌మన్ మృతదేహం కూడా అదే అటవీ ప్రాంతంలో లభ్యమైంది. దాంతో ఈ ఘటనలో నిందితుడి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. డెట్రాయిట్‌కు సుమారు 170 మైళ్ల (270 కిలోమీటర్ల) దూరంలోని ఓ ఇంట్లో కాల్పులు జరిగినట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఇంట్లో తనిఖీలు చేపట్టిన అధికారులు 16 ఏళ్ల బాలుడు, 45 ఏళ్ల వ్యక్తి, 40 ఏళ్ల మహిళ మృతదేహాలను గుర్తించారు. అదే ఇంట్లో 13 ఏళ్ల బాలిక కూడా తుపాకీ గాయాలతో కనిపించింది. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. కాల్పుల అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతడి కోసం మిస్సాకీ కౌంటీలో భారీగా గాలింపు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతున్న సమయంలో మరో ఇంట్లో 53 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడు కూడా తుపాకీ గాయాలతో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. దాంతో నిందితుడే ఈ హత్య కూడా చేసి పరారయ్యాడని భావించిన పోలీసులు, అతడి కోసం విస్తృతంగా గాలించారు. అదే సమయంలో సమీపంలోని అటవీ ప్రాంతంలో 39 ఏళ్ల మహిళ మృతదేహం లభించింది. ఆమె మృతదేహం పక్కనే అనుమానితుడు చాడ్ హిక్‌మన్ మృతదేహం కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పుల్లో మృతిచెందిన వారందరూ తుపాకీ గాయాల కారణంగానే ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. హిక్‌మన్ ఎలా మృతి చెందాడు..? కాల్పులకు కారణమేంటి? అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే.. కోర్టు రికార్డుల ప్రకారం.. చాడ్ హిక్‌మన్‌పై గతంలోనూ కేసు నమోదైంది. ఓ బాలికను వేధించిన కేసులో 2024లో అతడికి ఏడాది జైలుశిక్ష పడినట్లు పోలీసులు తెలిపారు. తాజా కాల్పుల ఘటనకు ఆ కేసుకు ఏమైనా సంబంధం ఉందా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఇదిలావుంటే మరోవైపు వర్జీనియా స్టేట్ యూనివర్సిటీలోనూ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ విద్యార్థి సహా ఐదుగురు గాయపడ్డారు. ఈ కేసులో 19 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. రెండు ఘటనలు వేర్వేరుగా చోటుచేసుకున్నప్పటికీ వరుస కాల్పులతో అమెరికాలో మరోసారి భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# నేను గర్వపడే 'దిమాగీ నక్సల్' ను..


**-ప్రధాని మోదీకి చిదంబరం కౌంటర్**



**న్యూఢిల్లీ-16ఆగస్ట్ (మహాప్రభ**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన 'దిమాగీ నక్సలిజం (మేధోపరమైన నక్సలిజం) ' వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం చెలరేగింది. ప్రధాని వ్యాఖ్యలకు కౌంటర్‌గా తాను 'గర్వపడే దిమాగీ నక్సల్ ' అని కాంగ్రెస్ సీనియర్ నేత , కేంద్ర మాజీ మంత్రి పీ చిదంబరం ప్రకటించారు ప్రధాని చేసిన వ్యాఖ్యల అనంతరం ఆదివారం చిదంబరం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "నేను గర్వపడే దిమాగీ నక్సల్‌ను!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ.. దేశంలో సాయుధ నక్సలిజాన్ని బలహీనపరచడంలో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. అయితే 'దిమాగీ నక్సలిజం' రూపంలో ఒక కొత్త సవాల్ పొంచి ఉందని హెచ్చరించారు. కాగా 'అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను మనం వదిలించుకున్నాం. కానీ హింస, అశాంతిని సృష్టించడానికి 'దిమాగీ నక్సల్స్' అవకాశాల కోసం చూస్తున్నారు. వారు సమాజాన్ని తప్పుదోవ పట్టించాలనుకుంటున్నారు. ఈ 'దిమాగీ నక్సల్స్' ను గుర్తించి, వారిని ఏకాకులను చేయాలి. యువతను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలి' అని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. రాజకీయ ప్రత్యర్థులపై ప్రధాని మోదీ రెచ్చగొట్టే పదజాలాన్ని వాడుతున్నారని, ఇది ఆయనలోని రాజకీయ నిస్పృహను ప్రతిబింబిస్తోందని ఆరోపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ కూడా ప్రధాని వ్యాఖ్యలను తప్పుబట్టారు. గతంలో ఆయన ఉపయోగించిన 'అర్బన్ నక్సల్స్' పదాన్ని గుర్తుచేశారు. "మొదట ఆయన తన ప్రత్యర్థులను 'అర్బన్ నక్సల్స్' అన్నారు. ఇప్పుడు 'దిమాగీ నక్సల్స్' అంటున్నారు. ఇది ఆయన నిరాశకు స్పష్టమైన సంకేతం" అని జైరామ్ రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి..

- ఆరుగురు మృతి
- మాస్కోపై రెండేళ్లలోనే అతిపెద్ద వైమానిక దాడి
- రాజధానిని లక్ష్యంగా చేసుకుని 600 డ్రోన్ల ప్రయోగం
- 1,478 డ్రోన్లు, 9 క్షిపణులను కూల్చివేసినట్లు రష్యా ప్రకటన
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం.. ఎగసిపడ్డ పొగలు
- సుదూర దాడి సామర్థ్యాన్ని మరింత పెంచుకున్న ఉక్రెయిన్
- 1,500 మైళ్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే శక్తి
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మళ్లీ పెరిగిన ఉద్రిక్తత



క్రెమ్లిన్:
రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నడూ లేనంతగా ఆదివారం రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి చేసింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందారని, మాస్కో సమీపంలోని రష్యన్ ఈ కామర్స్ కంపెనీ 'వైల్డ్ బెర్రీస్'కు చెందిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం సంభవించిందని సమాచారం. ఈ దాడి దరిమిలా ఆకాశంలో నల్లటి పొగలు ఎగసిపడ్డాయి. గత 24 గంటల్లో తొమ్మిది ఉక్రెనియన్ క్రూయిజ్ క్షిపణులను, మొత్తం 1,478 డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది.మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ మాట్లాడుతూ రాజధానిపై దాదాపు 600 డ్రోన్లను ప్రయోగించారని, గత రెండేండ్లలో మాస్కోపై జరిగిన అతిపెద్ద వైమానిక దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఉక్రెయిన్ తన సుదూర డ్రోన్, క్షిపణి సామర్థ్యాలను మరింతగా విస్తరించింది. దీంతో ఇప్పుడు రష్యా భూభాగంలోని 1,500 మైళ్ల దూరం వరకూ గల లక్ష్యాలను ఛేదించగలదు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

మొదటి తరువాయి

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలతోపాటు పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రాష్ట్రంలోని సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ, జనగామ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు పలు ప్రాంతాల్లో అకడకడా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురియనున్నందున ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మధ్య, దక్షిణ తెలంగాణతోపాటు హైదరాబాద్‌లో పొడి వాతావరణం ఉంటుందని, గరిష్ఠ ఉష్ణోగ్రత 33 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లిలో 3.58 సెం.మీ, కొత్తగూడెంలో 3.14 సెం.మీ, బూర్గంపాడులో 2.98 సెం.మీ, చెంచుపల్లిలో 2.73 సెం.మీ, లక్ష్మీదేవిపల్లిలో 2.62 సెం.మీ, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెంలో 3.16 సెం.మీ, హనుమకొండ జిల్లా ఆత్మకూర్‌లో 3.10 సెం.మీ, దామెరలో 2.54 సెం.మీ, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 3 సెం.మీ, ఖానాపూర్‌లో 2.45 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు అధికారులు వివరించారు.

# సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలి

- వందేమాతరాన్ని అవమానించారు
- ఈ దృశ్యాన్ని దేశమంతా చూసింది
- ఇలాంటి చర్యలు సిగ్గుచేటు
- ఆ పార్టీని దేశ ప్రజలు క్షమించరు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం



చిత్తోర్‌గఢ్:
కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు జరిగిన కార్యక్రమంలో జాతీయ గీతం వందేమాతరంను మధ్యలో ఆపివేసినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకత్వం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జాతీయ గీతం పట్ల పూర్తి అగౌరవం చూపించిందని షా ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ నుంచి క్షమాపణ కోరారు. గీతాలపన సందర్భంగా ఆపమని కాంగ్రెస్ అధ్యక్షుడిని కాంగ్రెస్ నాయకురాలు సోనియా జీ అడిగారు. మేమంతా టీవీలో ఇది చూశాం అని షా అన్నారు. వందే మాతరం గీతాలపనను అసంపూర్ణంగా వదిలేయాలని ఎవరైనా ఎలా ఊహించగలరు? కాంగ్రెస్ పార్టీ నేతలు సిగ్గుపడాలి అని రాజస్థాన్, చిత్తోర్‌గఢ్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మంత్రి అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలపై ఆధారపడటం వల్ల కాంగ్రెస్ జాతీయ గీతంతో ముడిపడి ఉన్న త్యాగాలను మర్చిపోయిందని ఆయన అన్నారు. వేలాది మంది స్వరాజ్య సమరయోధులు ఉరి కొయ్యల పైకి ఎక్కారు. తూటాలను, లాఠీ దాడులను ఎదుర్కొన్నారు. సంవత్సరాల తరబడి జైలు జీవితం గడిపారు. వారిలో (కాంగ్రెస్ నేతలు) కొంచెం సిగ్గు మిగిలి ఉంటే బంకిమ్ బాబుకు, దేశ ప్రజలకు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి. సోనియాజీ ప్రజలు మిమ్మల్ని చూస్తున్నారు. ఈ దేశ ప్రజలు దీన్ని ఎప్పటికీ క్షమించరు అని అమిత్ షా అన్నారు.

# హసీనాను అప్పగించండి

మొదటి తరువాయి



మాట్లాడుతూ రెండు దేశాల అధికారులు రెహమాన్ భారత్‌కు ద్వైపాక్షిక పర్యటన చేసే అవకాశం గురించి చాలా వారాలుగా సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు. అయితే ఆగస్టు 5న న్యూఢిల్లీలో హసీనా బహిరంగంగా విలేకరులతో మాట్లాడినందున ఈ ప్రక్రియకు ఆటంకం కలిగిందని ఆయన అన్నారు. మానవాళిపై నేరాలు చేసినందుకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ హసీనాను శిక్షించింది. ఈ విషయంపై మేము మా స్థానాన్ని స్పష్టం చేశామని కరీమ్ అన్నారు. పర్యటనకు అనుకూల వాతావరణం సృష్టించాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము అని కరీమ్ అన్నారు. దీని కోసం షేక్ హసీనా ఇతర పలాయిత నేరస్తులను అప్పగించాలనే మా అభ్యర్థనపై భారత్ అధికారులు వేగంగా చర్య తీసుకోవాలని కోరాము. షహీద్ షరీఫ్ ఉస్మాన్ హాది హంతకులను బంగ్లాదేశ్‌కు అప్పగించా లని కూడా కోరాము. ఇది మా ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందం ప్రకారం జరగాలి. మేము వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నాము అని ఆయన అన్నారు.

# అసెంబ్లీలో తేల్చుకుందాం

మొదటి తరువాయి

బిఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిందేమిటో శాసన సభలో... చర్చించడానికి ఎప్పుడైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. కాకతీయుల పాలన, వారి నిర్మాణాలు, చారిత్రక వారసత్వం వరంగల్ ప్రాంత గొప్పతనానికి ప్రతీకలని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, దాశరథి వంటి మహనీయులు ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేశారని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులుగా పనిచేయాలని, ప్రజలపై ఆధిపత్యం చెలాయించే భావన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై భారంగా అప్పుల భారాన్ని మిగిల్చిందని, కానీ, ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరిస్తూనే రైతులు, మహిళలు, నిరుపేదలు, యువత, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తున్నామన్నారు. పేదల జీవితాల్లో ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమన్నారు. రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశం అని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, ధాన్యం కొనుగోళ్లు, వరి ధాన్యానికి బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు ప్రజాప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతోపాటు మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, మహిళలు వ్యాపారాలు నిర్వహించేందుకు పెట్రోల్ బంకులు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మహిళల చేతుల్లో ఆర్థిక వనరులు ఉంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతోపాటు పిల్లల విద్య, వైద్యం, గృహ అవసరాల్లో వారు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలరని సూచించారు. రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, మహిళా సంఘాలకు మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేశామని, మిగిలిన ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగర సమగ్రాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

# ఆత్మరక్షణలో మోదీ-షా!

మొదటి తరువాయి



మీడియాకు ఇచ్చిన చిన్న ప్రకటన తప్ప ఆయన క్రియాశీలకంగా ఎలాంటి పాత్ర పోషించ లేదు. దీనిపై ప్రముఖ పాత్రికేయురాలు శ్రవసి ?తదాస్‌గుప్తా 'ద వైర్' వెబ్‌సైట్‌లో దేశంలోని నెంబర్ వన్, టూ నేతలు విపక్షాలు, విద్యార్థులను ఎదుర్కోలేని వైనాన్ని విశ్లేషించారు. ఒక నెల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల కోసం ఉత్సాహంగా ఎదురు చూసింది. పశ్చిమ బెంగాల్‌లో 15 ఏండ్ల పాలనలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించిన ఆనందం, పైగా ఆ పార్టీని చీల్చి టీఎంసీ అసమ్మతి ఎంపీల మద్దతు కూడగట్టడం, అలాగే శివసేన (యూబీటీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లలో కూడా చీలిక తెచ్చి వారి ఎంపీలను వేరు కుంపటి పెట్టించిన ఉత్సాహంతో ఉరకలేస్తూ ఉంది. కొత్తగా తమకు మద్దతు ఇస్తున్న విపక్ష చీలిక వర్గంతో ఈసారి డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు గట్టెక్కించేద్దామని పలు ప్రణాళికలు కూ డా సిద్ధం చేసింది. అనుకున్నది ఒకటి అయితే.. వాస్తవంలో పరిస్థితి ఇంకో విధంగా ఉంది వివాదాస్పద బిల్లులను ఈ సమావేశాల్లో ఆమోదించడం అటుంచి యువత ఆందోళనకు తలొగ్గి తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ బలవంతంగా తమ మంత్రినొకరిని పదవి నుంచి తప్పించాల్సి వచ్చింది. అమిత్ షా సభకు రావాలంటూ ప్రతి రోజూ డిమాండ్ చేస్తూ విపక్షాలు సభా నిర్వహణకు ఆటంకం కలిగించాయి. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంట్ సమావేశాలు జరుగగా, ఒక్క ఆఖరి రోజు తప్ప ప్రధాని మోదీ, అమిత్ షాలు సభ ముఖం చూడలేదు. ఆఖరి రోజు నామమాత్రంగా హాజరైనా మూగనోము కొనసాగించారు. చిన్నాచితకా బిల్లులు ఆమోదం పొందినా ముఖ్యమైన ఫారిన్ కాంట్రిబ్యూషన్ బిల్లును కూ డా విపక్షం అడ్డుకోవడంతో దానిని సం యుక్త పార్లమెంటరీ కమిటీకి పంపారు.

# కూటమి ప్రభుత్వానికి మద్దతు ఉపసహరించండి'



రాంచి
జార్ఖండ్‌లో జేఎంఎం నేతృత్వం జార్ఖండ్‌లో నిర్వహించిన నియామక పరీక్షలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న విద్యార్థులు గత 22 రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. శనివారం దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాంచిలో 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. తమ డిమాండ్లపై స్పందించని సీఎం హేమంత్ సోరెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'ఆగస్ట్ 20న ముఖ్యమంత్రి నివాసాన్ని మేం ముట్టడిస్తాం. జేఎంఎం, కాంగ్రెస్ రెండూ మాతో రాజకీయాలు చేస్తున్నందున ఆయన రాజీనామాను మేం కోరుతున్నాం. ఒకవేళ ముఖ్యమంత్రి మా మాట వినకపోతే, జేఎంఎం నేతృత్వంలోని కూటమికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మద్దతు ఉపసంహరించుకోవాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నాం' అని జేపీఎస్సీ-జేఎస్ఎస్సీ రిఫార్మ్ మంచ్ నాయకుడు రవీంద్ర పాశ్వాన్ అన్నారు.కాగా, ఆదివారం 24 జిల్లాలంతటా ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని నిరసనకారులు తెలిపారు. అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్న పరీక్షలను రద్దు చేయడం, నియామక ప్రక్రియపై స్వతంత్ర విచారణ జరుపడం వంటి తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరసనను విరమించబోమని వారు స్పష్టం చేశారు.

# కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

మొదటి తరువాయి

ఆదివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.
పేద ఆడబిడ్డల పెండ్లిళ్లు భారం కాకూడదనే
పేద కుటుంబాలకు ఆడబిడ్డల పెండ్లి ఆర్థిక భారం కాకూడదనే తెలంగాణ ఏర్పడిన వెంటనే కేసీఆర్ 2014 అక్టోబర్ 2న ఈ పథకాలను ప్రారంభించారని కేటీఆర్ గుర్తుచేశారు. రూ. 51వేల ఆర్థిక సాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని రూ.1,00,116కు పెంచారని తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర సాయమందించినట్టు చెప్పారు.
తులం గోల్డ్ అడిగితే కల్యాణలక్ష్మికే ఎసరు
ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి దాన్ని మొత్తానికే రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. కల్యాణలక్ష్మి కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఆడబిడ్డా ఇప్పుడు ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా డిమాండ్



చేస్తుండటంతో, ఆ ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. చాలా కాలం తర్వాత ఆమోదం పొందిన దరఖాస్తులకు సంబంధించిన చెకులు కూడా పూర్తిస్థాయిలో పంపిణీ కాకుండా ఆగిపోయాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అర్హత ఉన్న దరఖాస్తులను వెంటనే పరిషరించి, ఆర్థిక సాయం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.
గడువిచ్చినా కౌంటర్ ఎందుకు వేయలే?
కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందని నిలదీశారు. ముఖ్యమంత్రి, మంత్రుల అవినీతి, హైడ్రా వంటి అంశాల్లో ప్రైవేట్ న్యాయవాదులకు భారీ మొత్తాలు చెల్లించి వాదింపజేసుకునే ప్రభుత్వం, ఆడబిడ్డల హకులకు సంబంధించిన పథకాన్ని కాపాడుకునే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నిప్పులు చెరిగారు. 'ఆడబిడ్డ భారం కాదు.. భరోసా' అనే భావనకు కేసీఆర్ ప్రభుత్వం రూపమిచ్చిందని గుర్తుచేశారు. అలాంటి పథకాలను రద్దు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబసభ్యులు కాంగ్రెస్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# నేడే సర్ ముసాయిదా

మొదటి తరువాయి

జీహెచ్ఎంసీ ఎన్నికలు దగ్గర్లో ఉండటంతో ఆ మేరకు ఓటు బ్యాంక్‌పై ప్రభావం చూపుతాయని రాజకీయ పక్షాలు ఆందోళన చెందుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ జూమ్ మీటింగ్లు పెట్టినా, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎంతగా పార్టీ శ్రేణులను ఆదిలించినా ఆశించిన ప్రయోజనం నెరవేరలేదు. అర్హులైన ఒక్కరి పేరు కూడా పోకుండా వ్యవహరించాలంటూ సర్ ప్రక్రియకు ముందు, సర్ ప్రక్రియ జరుగుతున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులతోపాటు నియోజకవర్గాల ఇన్చార్జిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినా, కొద్దిమంది ఎమ్మెల్యేలు పెద్దగా దృష్టి పెట్టలేదని గుర్తించారు. స్వయంగా ముఖ్యమంత్రి తన సొంత కొడంగల్ నియోజకవర్గంలో రివ్యూ చేసినా అక్కడ 34 వేల మంది పేర్లు జాబితా నుంచి పోతున్నాయని ప్రాథమిక సమాచారం. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాల్లో ఎక్కడెన్ని పేర్లు జాబితా నుంచి తొలగించారో ఈ నెల 18 తర్వాత రివ్యూ జరగనున్నది. అర్హులైనవారిని గుర్తించి తిరిగి చేర్పించేలా పీసీసీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నది.

**అత్యధిక ఓట్లు కోల్పోయింది శేరిలింగంపల్లి**

హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో దాంట్లో రెండు లక్షలకు పైగా ఓట్లు తొలగించారు. ఎస్ఆర్ఆర్‌లో అత్యధిక ఓట్లు తొలగించిన నియోజకవర్గంగా శేరిలింగంపల్లి నిలిచింది. అత్యధిక ఓట్లు తొలగించడంతో రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ నిలిచింది. మేడ్చల్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలు తరువాత స్థానాల్లో నిలిచాయి. నాలుగు లక్షల కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు ఇవే కావడం విశేషం. రంగారెడ్డి జిల్లాలో 38,99,743 మంది ఓటర్లు ఉండగా, అందులో 12,86,720 ఓట్లు (34.78 శాతం) తగ్గే అవకాశం ఉన్నట్లు తాజా వివరాలు సూచిస్తున్నాయి. అత్యధిక ప్రభావం గ్రేటర్ హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న నియోజకవర్గాల్లోనే కనిపిస్తోంది. మహేశ్వరం - 3.35 లక్షలు, శేరిలింగంపల్లి - 3.29 లక్షలు, ఎల్బీనగర్ - 2.70 లక్షలు, రాజేంద్రనగర్ - 2.47 లక్షల ఓట్లు డిలీట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ నియోజకవర్గాలన్నీ హైదరాబాద్ మహానగర విస్తరణతో బలంగా అనుసంధానమై ఉన్న ప్రాంతాలే. ఉద్యోగాలు, రియల్ ఎస్టేట్, ఐటీ రంగం, విద్య, వలసలు వంటి కారణాలతో ఇక్కడ ఓటర్ల మార్పులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

సెగ్మెంట్ల వారీగా ఓల్డ్ సిటీ ఓట్లపైనే మజ్లిస్ స్పెషల్ ఫోకస్...
సర్ ప్రక్రియ మొదలు కావడానికి ముందు మ్యాపింగ్ ప్రాసెస్ సమయంలోనే మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అప్రమత్తమయ్యారు. ఎక్కడెక్కడ ఎక్కువ సంఖ్యలో డిలీట్ అయ్యే అవకాశముందో అంచనా వేసుకొని అక్కడి బూత్ లెవల్ ఏజెంట్లను అప్రమత్తం చేశారు. మ్యాపింగ్ మ్యాన్ కానీ ఓటర్ల వివరాలను సరైన ఆధారాలను చూపించి నమోదు చేయించంపై మజ్లిస్ చీఫ్ దృష్టి పెట్టారు. ఇప్పుడు గల్లంతైన పేర్లలో ఓల్డ్ సిటీకి చెందినవి గణనీయంగా ఉన్నట్లు అనుమానాలు తాకిచ్చాయి. 11.26 లక్షల మంది ఆచూకీ దొరకలేదని ఈసీ వెల్లడించడంతో.. ఇందులో ఎక్కువగా ఓల్డ్ సిటీకి సంబంధించి చొరబడనున్న గుబులు లీడర్లలో మొదలైంది. చాంద్రాయణ గుట్ట, మలక్‌పేట్, యాకుత్‌పుర, కార్వాన్.. మొత్తం నాలుగు నియోజకవర్గాల్లోనే ఆరు లక్షల ఓట్లు గల్లంతయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఇక చార్మినార్, బహదూర్‌పుర, నాంపల్లి లాంటి ప్రాంతాలను కూడా కలిపితే ఈ సంఖ్య పెరుగుతుంది.

## సంపాదకీయం

# 'ఉపాధి' ఉసూరుమంటోంది!



జులైలో విబి జిరామ్ జి కింద 7.67కోట్ల వ్యక్తి- పని దినాలు.. గత ఏడాది ఎంజిఎన్ఆర్ఇజిలో 15.33 కోట్లు; ఉపాధి పొందిన కుటుంబాలు 51% తగ్గుదల కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్- గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ విబి జిరామ్ జి పథకం అమల్లోకి వచ్చిన తొలి నెలలోనే గ్రామీణ ఉపాధి కల్పనలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. దీంతో కొత్త ఉపాధి హామీ పథకం అమలు, అందుబాటుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2026 జులైలో ఈ పథకం కింద 7.67కోట్ల వ్యక్తి-పని దినాలు మాత్రమే నమోదయ్యాయి. 2025 జులైలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజి కింద నమోదైన 15.33కోట్ల వ్యక్తి-పని దినాలతో పోలిస్తే ఇది దాదాపు 50% తక్కువ. ఉపాధి పొందిన గ్రామీణ కుటుంబాల సంఖ్య కూడా 1.42కోట్ల నుంచి 68.94లక్షలకు తగ్గి, 51.45% క్షీణించింది. 2026 జులై 1 నుంచి విబి జిరామ్ జి, ఎంజిఎన్ఆర్ఇజి స్థానంలో అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 100 రోజులకు బదులుగా 125రోజుల ఉపాధి హామీ కల్పిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారం, ఉపాధి తగ్గడానికి ఎంజిఎన్ఆర్ఇజి నుంచి కొత్త విధానానికి మార్పు, వ్యవసాయ పనులు ముమ్మరంగా జరిగే కాలంలో ఉపాధి కల్పనకు విరామం, బీహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలనుంచి వలస కార్మికుల సంఖ్య తగ్గడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం, విత్తనాలు వేయడం, పంట కోత వంటి కీలక వ్యవసాయ కాలాల్లో 60రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేసే అవకాశం రాష్ట్రాలకు ఉంది. దీంతో వ్యవసాయ పనులకు కార్మికులు అందుబాటులో ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. ఎంజిఎన్ఆర్ఇజిలో ఇలాంటి నిబంధన లేదు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మాత్రం కొత్త విధానంలోకి మార్పు సజావుగానే జరిగిందని చెబుతోంది. ఉపాధి కోరిన గ్రామీణ కుటుంబాల్లో 98 శాతానికి పైగా కుటుంబాలకు పని కల్పించినట్లు పేర్కొంది. జులైలో వాస్తవ ఉపాధి కల్పన సుమారు 9కోట్ల వ్యక్తి-పని దినాలుగా ఉందని కూడా అంచనా వేసింది. అయితే, కాలానుగుణ పరిమితులు, సాంకేతిక నిబంధనలు, పాత పథకం నుంచి కొత్త పథకానికి మారే క్రమంలో ఏర్పడిన సమస్యలు ఉపాధి గణాంకాల భారీ తగ్గుదలకు కారణమై ఉండవచ్చని విమర్శకులు అంటున్నారు. విబి జిరామ్ జి, ఎంజిఎన్ఆర్ఇజిలోని డిమాండ్ ఆధారిత విధానం నుంచి మరింత నియంత్రిత, సరఫరా ఆధారిత విధానానికి మార్పును సూచిస్తోందని కార్మిక సంఘాలు, విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ పనులు జరిగే కాలంలో ఉపాధిపై పరిమితులు విధించడం వల్ల ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు అంటున్నారు. అలాగే డిజిటల్ ధ్రువీకరణ, సాంకేతిక ఆధారిత అమలుపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా డిజిటల్ ధ్రువీకరణలో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామీణ కార్మికులకు ఈ నిబంధనలు సమస్యగా మారవచ్చని విమర్శకులు పేర్కొంటున్నారు.విబి జిరామ్ జిలో ప్రధాన మార్పుల్లో ఒకటి వార్షిక ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు పెంచడం. అయితే, గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్థాయి సంఘం చేసిన సిఫార్సు కంటే ఇది తక్కువ. 2025 మార్చి 12న సమర్పించిన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, ప్రతి కుటుంబానికి హామీ ఇచ్చే ఉపాధి దినాలను 100 నుంచి కనీసం 150 రోజులకు పెంచాలని సిఫార్సు చేసింది. గ్రామీణ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఎంజిఎన్ఆర్ఇజిను సమగ్రంగా సమీక్షించడంతో పాటు, పనుల స్వభావాన్ని విస్తరించాలని కూడా కమిటీ సూచించింది. కొత్త విధానంలో నైపుణ్యం లేని కూలీలకు ఏకరీతి వేతన రేటును నిర్ణయించే అవకాశం ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను క్రమం తప్పకుండా సవరించే స్పష్టమైన విధానం లేదని విమర్శకులు అంటున్నారు. ధరలు పెరుగుతున్న సమయంలో వేతనాలకు తగిన సూచీ ఆధారిత సవరణలు లేకపోతే గ్రామీణ కార్మికుల వాస్తవ ఆదాయం తగ్గిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇది పేద కుటుంబాలకు సామాజిక భద్రతా వలయంగా ఉండాల్సిన పథకం ప్రభావాన్ని బలహీనపరచవచ్చని అభిప్రాయపడుతున్నారు. విబి జిరామ్ జిలో కేంద్ర- రాష్ట్రాల మధ్య నిధుల భాగస్వామ్య విధానంలో కూడా మార్పు వచ్చింది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం 90% వ్యయాన్ని భరిస్తుంది. ఇతర రాష్ట్రాలు, శాసనసభ కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో 60:40 నిష్పత్తిలో కేంద్రం- రాష్ట్రాలు వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది. ఫిస్కల్ మెమొరాండం ప్రకారం, వేతనాలు, మెటీరియల్, పరిపాలనా ఖర్చులతో కలిపి ఈ పథకం వార్షిక వ్యయం రూ. 1,51,282 కోట్లుగా అంచనా. ఇందులో కేంద్రం వాటా రూ. 95,692.31 కోట్లు కాగా, రాష్ట్రాలపై సుమారు రూ. 56,000 కోట్ల భారం పడనుంది. ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్న రాష్ట్రాలపై పెరిగిన వాటా అదనపు ఆర్థిక ఒత్తిడిని కలిగించవచ్చని విమర్శకులు అంటున్నారు. వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులపై ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో గ్రామీణ ఉపాధి తగ్గడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలోని సుమారు సగం జిల్లాల్లో వర్షపాతం లోటుగా నమోదైందని, ఖరీఫ్ పంటల విస్తీర్ణం 26.50 శాతం తగ్గిందని అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోంది. వ్యవసాయంలో అనిశ్చితి పెరిగినప్పుడు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భద్రత అవసరం మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వ్యక్తి-పని దినాల తగ్గుదల కొత్త పథకం గ్రామీణ కుటుంబాలకు తగిన ఆదాయ మద్దతు అందించగలదా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. మొత్తం ఉపాధి తగ్గినప్పటికీ, మహిళల భాగస్వామ్యం గణనీయంగా ఉంది. మొత్తం వ్యక్తి-పని దినాల్లో మహిళలు సుమారు 63 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఇది చట్టబద్ధంగా నిర్దేశించిన కనీసం మూడో వంతు కంటే చాలా ఎక్కువ. దీంతో మొత్తం ఉపాధి గణనీయంగా తగ్గినప్పటికీ, గ్రామీణ మహిళలకు ఈ పథకం ఇప్పటికీ ముఖ్యమైన ఉపాధి వనరుగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. విబి జిరామ్ జి తొలి నెల ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఒకవైపు ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు పెంచింది, మహిళల భాగస్వామ్యం కూడా గణనీయంగా ఉంది. మరోవైపు వ్యక్తి-పని దినాలు, ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్యలో భారీ తగ్గుదల పథకం అమలు, అందుబాటు, ప్రభావంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. జులైలో నమోదైన తగ్గుదల కేవలం కాలానుగుణ పరిస్థితులు, ఎంజిఎన్ఆర్ఇజి నుంచి కొత్త విధానానికి మార్పు కారణంగానే జరిగిందా? లేక కొత్త పథకంలో మరింత లోతైన నిర్మాణాత్మక సమస్యలు ఉన్నాయా? అన్నది రాబోయే నెలల్లో స్పష్టమవుతుంది. అంతిమంగా, కాగితాలపై ఎన్ని రోజుల ఉపాధికి హామీ ఇచ్చారన్నది కాదు.. గ్రామీణ కార్మికులు అవసరమైన సమయంలో ఉపాధిని కోరగలరా, పొందగలరా, సకాలంలో పని, వేతనాలు అందుకోగలరా అన్నదే విబి జిరామ్ జి విజయానికి అసలు కొలమానం.

# ఇందిరమ్మ కుట్టు మిషన్లతో మహిళలకు ఆర్థిక భరోసా!



**భువనగిరి, -16ఆగస్ట్ (మహాప్రభ**

మహిళా సాధికారతకు 'ఇందిరమ్మ' భరోసా.... 23వ వార్డులో అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి,స్వయం ఉపాధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న,ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'పథకాన్ని అర్హులైన మహిళలు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ వార్డు పరిధిలోని వివిధ కాలనీల్లో నివసిస్తున్న అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టు మిషన్‌ను 100 'శాతం సబ్సిడీపై ఉచితంగా అందించడం ద్వారా మహిళలకు ఇంటి వద్దే ఉపాధి కల్పించే దిశగా కీలక అడుగు వేసిందన్నారు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు, గృహజ్యోతి,స్మార్ట్ రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పూజిత జహంగీర్ తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన నవీన్



**టేక్మాల్ ప్రతినిధి-16ఆగస్ట్ (మహాప్రభ )**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ ఎల్లంపల్లి మమత నవీన్ పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ మందిర్ వద్ద మొక్కను నాటడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఇంటికో మొక్క నాటడం లో భాగంగా నా పుట్టినరోజు ఒక మొక్క నాటి ఒక జీవితాన్ని ని కి అర్థం ఉందని ప్రతి ఒక్కరు ఇంటింటికో మొక్క నాటి ఊరి పరిశు భ్రత గా ఉండేలా చూడాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# నూతన బోర్ మోటార్ ఏర్పాటు..



**మందమర్రి,-16ఆగస్ట్ (మహాప్రభ )**

మందమర్రి మండలం లోని వెంకటాపూర్ గ్రామంలోని బోర్ పంపు మోటార్ కాలిపోవడం తో స్పందించిన సర్పంచ్ సేగ్గం వెంకటేష్ ఆదివారం నూతన మోటార్ ఏర్పాటు చేసి గ్రామస్తుల తాగినీటి ఇబ్బందిని తీర్చారు. గ్రామంలోని బోర్ పంపు మోటార్ రెండు రోజుల క్రితం కాలిపోవడంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామస్తుల ఇబ్బందుల ను దృష్టిలో పెట్టుకొని, గ్రామ సర్పంచ్ స్పందించి తన సొంత నిధులను నూతన మోటార్ ను ఏర్పాటు చేసి గ్రామస్తుల త్రాగు నీటి ఇబ్బందులను తీర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసి గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. ఇదిలా ఉండగా త్రాగు నీటి ఇబ్బందిని తీర్చిన సర్పంచ్ ను గ్రామస్తులు అభినందించారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**మందమర్రి -16ఆగస్ట్ (మహాప్రభ )**

మందమరి మండలంలోని లబ్ధిదారులకు శనివారం మండల తాసిల్దార్ సతీష్ కుమార్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు పిడిఎస్ బియ్యాన్ని అందించాలని సదుద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు వీటిని సక్రమంగా వినియోగిం చుకొని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**మక్తల్ -16ఆగస్ట్ (మహాప్రభ )**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు మక్తల్ పట్టణంలో షాప్ నెంబర్ నందు పంపిణీ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వాకిటి మానస హనుమంతు గారు మాట్లాడుతూ ఈ కార్డు యొక్క ఆవశ్యకతను వాటి ఉపయోగాన్ని కార్డు దారులకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం దేశంలో మరెక్కడ లేదని ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేశారు. 2014 నుంచి రేషన్ కార్డులో ఒక్క కుటుంబ సభ్యుని పేరు కూడా ఎక్కలేదని ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ఇప్పుడు రేవంతన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఈ సదుపాయం కల్పించిందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు స్కానర్ డిజిటల్ నెంబర్ హలోగ్రామ్ కమిషనర్ గారి డిజిటల్ సంతకం మరియు పూర్తి పడబందితో ఎలాంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేకుండా స్మార్ట్ రేషన్ కార్డును రూపొందించారని తెలిపారు. మక్తల్ నియోజకవర్గం లో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసి ఆమ్లెట్ గ్రామాలలో కూడా రేషన్ సబ్ డిపోలను తీసుకొచ్చిన ఘనత మన మంత్రి వాకిటి శ్రీహరి గారిదేనని తెలిపారు. మనం పండించిన పంటని రైసు మిల్లులలో ఆడించి రేషన్ షాపుల ద్వారా మనకి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్



ప్రభుత్వం అని అన్నారు. మంత్రిగారి కృషితో మక్తల్ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందని అందుకు ఓరువలేని కొందరు మంత్రిగారి పేరును డామేజ్ చేయాలని ఉద్దేశంతో అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు నారాయణపేట రోడ్డు టెక్నికల్ ఇష్యూస్ వల్ల పనులు కొంత ఆలస్యం అయ్యాయని రెండేళ్లలో మక్తల్ నారాయణపేట రోడ్డును పూర్తి చేసి చూపుతామని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్ట సురేష్ కుమార్ గుప్తా గారు మాట్లాడుతూ 2023 ముందు మక్తల్ ఎలా ఉండేదో ,2023 తర్వాత మక్తల్ ఎలా ఉందో ప్రజలను గమనిస్తున్నారని దాదాపు 2300 కోట్లు అభివృద్ధి కొరకు ఖర్చు చేయడం జరిగిందని మరో ఏడాదిలో మక్తల్ అభివృద్ధి ఏంటో కనబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు,ఆరు కిలోల చొప్పున అర్జీ పెట్టుకున్న ప్రతి ఒక్కరినీ రేషన్ సభ్యునిగా చేర్పు పది సంవత్సరాలుగా ఎదురుచూసిన ప్రజలకు ఇది శుభవార్త అని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు చాలా విలువైందని రేపటి భవిష్యత్తులో ఈ కార్డు ద్వారానే బియ్యం పొందొచ్చని తెలంగాణలో ఎక్కడైనా ఈ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ గారు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో మాత్రమే సన్న బియ్యం ఇస్తున్న ఘనత మన రేవంతన్నది మన శ్రీహరి అన్నది అని అన్నారు.ఈ సన్న బియ్యంలో బలవర్ధక ఆహారం కొరకు ఫార్టీఫాయిడ్ రైస్ కూడా ఈ బియ్యంలో మిళితమై ఉన్నాయని తెలిపారు. స్మార్ట్ కార్డు ఏటీఎం కంటే విలువైందని దేశంలో ఎక్కడైనా ఈ కార్డు ఉపయోగపడుతుందని పేద కడుపులకు కడుపునిండా అన్నం పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేదర శ్రీనివాసులు వాకిటి హనుమంతు వార్డ్ కౌన్సిలర్లు మహేష్ కుమార్ పీకే నరసింహ వెంకటేష్ కళాల్ శ్రీవిద్య నిల గౌడ్ డాక్టర్ శంకర్ నీలప్ప రహీం పటేల్ గోవిందరావు కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్ అసముద్దీన్నల్ల ఏఎంసీ డైరెక్టర్ ఫయాజ్ వాకిటి శ్యామ్ నాగరాజ్ రేషన్ డీలర్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

**నర్సింహులపేట,-16ఆగస్ట్ (మహాప్రభ )**

మండల కేంద్రంతో పాటు బొజ్జన్నపేట,వంతడపల గ్రామాల్లో ఆదివారం శ్రావణ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు.బోనం సమర్పించి కోళ్ళు,యేటల బలితో మొక్కులను చెల్లించుకున్నారు. పంటలు బాగా పండి పశు సంపదలు పెరగాలని తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం డప్పు వాయిద్యాలతో డిజె సౌండ్ లతో శివసత్తులు ఆడుతూ పాడుతూ ఆడపడుచులందరూ బోనాలను అందంగా అలంకరించుకొని డప్పు చప్పులతో అమ్మవారికి బోనాలను సమర్పించారు.గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముత్యాలమ్మ ఆలయం వద్ద నర్సింహులపేట గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, పాలకవర్గం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేశారు.కుటుంబ సమేతంగా అమ్మవారికి పెదమాముల యాకయ్య మొక్కులు చెల్లించుకున్నారు.



# హైదరాబాద్ లో నిర్వహించిన కరాటే పోటీల్లో మెదక్ ప్రతిభ.




**మెదక్ జిల్లా -16ఆగస్ట్ (మహాప్రభ** హైదరాబాద్ లోని ఆదివారం కోట్ల విజయభాస్కర్ ఇండోర్ స్టేడియం లో ఓపెన్ నేషనల్ లెవెల్ కరాటే పోటీ లు జరిగాయి, ఈ పోటీలను త్నమాందో కరాటే మార్షల్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు హైదరాబాద్ లోనీ కోట్ల విజయభాస్కర్ ఇండోర్ స్టేడియం జాతీయ స్థాయి కరాటే పోటీలు జరిగాయని రెంజుకి షోతోకన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలో మెదక్ పట్టణ విద్యార్థులు అండర్ 10టీమ్ కాటస్ విభాగం లో సహాస్ గోల్డ్, ప్రణయ్ గోల్డ్, జున్ను గోల్డ్ పథకాలు సాధించారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ ,కరాటే మాస్టర్స్, నవీన్, రాకేష్ ,తదితరులు పాల్గోన్నారు.

# నాగ పంచమి వేడుకలకు ముస్తాబైన శ్రీ పేరూరు సరస్వతీ మాత ఆలయం.

**- సోమవారం ఆలయంలో గరుడ నాగ పంచమి మహోత్సవాలు.**

**-ఆలయ అర్చకులు మహేష్ హైటెక్ పంతులు.**



**మెదక్ జిల్లా -16ఆగస్టు(మహాప్రభ** మెదక్ మండల పరిధిలోని పేరూరు గ్రామ శివారు లోని మంజీరా నది ఒడ్డున స్వయంభువుగా వెలసిన శ్రీ సరస్వతీ మాత ఆలయం. మంజీరా నది ఒడ్డున జనమే జయుడు సర్పయాగం చేసిన స్థలంలో ఇప్పటికీ తవ్వినకొద్దీ విభూతి వస్తుంది.. ఇలాంటి ప్రత్యేకత సంతరించుకున్న ఆలయంలో (సోమవారం) గరుడ నాగ పంచమి మహోత్సవ కార్యక్రమానికి భక్తులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కల్పించినట్లు ఆలయ వ్యవస్థాపకులు దోర్బల రాజ మౌళిశర్మ,ప్రధాన అర్చకులు హైటెక్ మహేష్ పంతులు శర్మలు తెలిపారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గరుడ నాగ పంచమి వేడుకలలో ఉదయాన్నే స్వామీ వారికి సర్పదోష నివారణ పూజలు,కాల సర్పదోష నివారణ పూజలు,నాగ దోష నివారణ పూజలు,వివాహ ప్రాప్తి పూజలు,సంతాన ప్రాప్తి పూజలు,ఆరోగ్య శాంతి పూజలు,ఆర్థికాభివృది పూజలు,అశీగ్రహ,భావగ్రహ శాంతి పూజలు,కుజ, రాహు,కేతుగ్రహ శాంతి పూజలు,పంచామృత అభిషేకములు, అమ్మవారికి నైవేద్యం,మంగళ హారతి, మంత్ర పుష్పం,అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేసి స్వామీ వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# అటల్ బిహారి వాజ్‌పేయికి ఘన నివాళులు

**-పట్టణ శాఖ అధ్యక్షులు : సుధాకర్**



**దేవరకొండ ఆగస్టు 16 ( మహాప్రభ )** : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ అగ్రనేత స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ శాఖ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో అటల్ బిహారి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. దేశ సేవ, ప్రజాస్వామ్య పరిరక్షణ, జాతీయ సమైక్యత, విలువలతో కూడిన రాజకీయాలకు అటల్ బిహారి వాజ్‌పేయి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అటల్ జీ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అటల్ బిహారి వాజ్‌పేయి గారికి ఘన నివాళులు అర్పించారు

# ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్ -16ఆగస్ట్ (మహాప్రభ )** ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగేటటువంటి ముత్యాలమ్మ బోనాల పండుగ ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగాయి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి తల్లికి సమర్పించారు కార్యక్రమంలో నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుని సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్య ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సురక్షంగా ఉండాలని ఒక్కుకున్నారు ఈ వేడుకలు నకిరేకల్ పట్టణ మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల మొక్కలు తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజావాణి'

**- ప్రజల గొంతుకకు అధికారుల స్పందన**

**-ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం**

**- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎంపీడీవో, దేవరకద్ర మండలం**



**దేవరకద్ర, -16ఆగస్ట్ (మహాప్రభ )** మహాప్రభ ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించేందుకు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు దేవరకద్ర మండల ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు నెం.4, తేదీ 04.08.2026 ఆదేశాల మేరకు 2026 ఆగస్టు 17, సోమవారం నుంచి దేవరకద్ర మండలంలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇకపై ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు దేవరకద్ర మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ప్రజావాణి నిర్వహించబడుతుంది. మండలంలోని ప్రజలు తమకు ఎదురవుతున్న ప్రజా సమస్యలు, అర్జీలు, ఫిర్యాదులు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఇబ్బందులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజావాణి వేదికగా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 24 శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడంతో పాటు, తమ శాఖ పరిధిలోని సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ప్రత్యక్ష వారధిగా ప్రజావాణి కార్యక్రమం నిలుస్తుందని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత సమయానికి హాజరై తమ అర్జీలను సమర్పించాలని కోరారు.

"ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి... పరిష్కారం దిశగా ప్రతి అడుగు

# సంగెపు నర్సింలు కు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.




**మెదక్ జిల్లా -16ఆగస్ట్ (మహాప్రభ ).** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ గ్రౌండ్లో జిల్లా ముఖ్య అతిథులు ప్రేక్షకులు సాంస్కృతిక కార్యక్రమాలను తిలగించారు అనంతరం. జిల్లాలో ఉత్తమప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, సహ ఉద్యోగులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, మరియు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాల అందించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా రోడ్డు భవనంల శాఖ లో గ్యాంగ్ మాన్ గా గత 45 సంవత్సరాల నుండి విధి నిర్వహణ నిర్వహిస్తున్న సంగెపు నర్సింలు కు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ను ఈరోజు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 42 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు మా ఉన్నత ఉద్యోగుల సహకారంతో నా తోటి ఉద్యోగుల సహకారంతో నాకు ఈ ఉత్తమ అవార్డు లభించిందని ఆయన తెలిపారు. ఈ అవార్డు గెలుపొందినందుకు నా తోటి ఉన్నత ఉద్యోగులకు నాతో పని చేసిన సహకార ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన కోరారు. ఇలాంటి సహకారం మా శాఖ నుండి ఎల్లప్పుడూ నాకు మరియు అతని సహోద్యోగులకు సహకారం ఉండాలని ఆయన కోరారు. ఈ అవార్డు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన నాతోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శంకర్, డిప్యూటీ ఇంజనీర్ కె వెంకటేశం,పి ఏ ఈ ఈ ఇ. కరుణ, ఏ ఈ ఈ ఏచ్ అరుణ్ రెడ్డి,ఏ ఈ ఈ విజయ సారధి,ఏ ఈ ఈ రవికుమార్,ఏ ఈ ఈ అవినాష్,డి ఏ ఓ శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ వివాదంలో కొత్త మలుపు..
# రిపోర్టర్‌పై ఆరోపణలపై కౌంటర్

**-వివాదంతో నాకు సంబంధం లేదు.. వార్తా సేకరణకే వెళ్లాను కుమ్మరి రామ్మూర్తి**

**-దాడి ఘటనకు సీసీ కెమెరా దృశ్యాలే ఆధారం మంగళపల్లి హుస్సేన్**




**పెద్దవంగర, ఆగస్టు 16: (మహాప్రభ)** పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఫ్లెక్సీ వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో రిపోర్టర్ కుమ్మరి రామ్మూర్తి తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ కౌంటర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ.. గ్రామంలో జరిగిన ఘర్షణకు తనకు ఎలాంటి సంబంధం లేదని, రిపోర్టర్‌గా వార్తా సేకరణలో భాగంగా ఘటనను కవర్ చేసేందుకు వెళ్లి ఫొటోలు తీశానని తెలిపారు. తనను వివాదంలోకి లాగుతూ కొందరు దురుసుగా ప్రవర్తించి, సెల్‌ఫోన్ లాక్కొని తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలు సరికావని, జరిగిన ఘటనకు సంబంధం లేని పాత విషయాలను ఇప్పుడు ప్రస్తావించడం సమంజసం కాదని పేర్కొన్నారు. జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. రామ్మూర్తిపై దాడి జరిగిన సమయంలో అక్కడ సీసీ కెమెరా దృశ్యాలు ఉన్నాయని, వాటి ఆధారంగా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుపై దాడి వ్యక్తిగత విషయంగా కాకుండా ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛపై దాడిగా చూడాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను సహించబోమని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ మాట్లాడుతూ.. ఇరువర్గాల మధ్య నెలకొన్న విభేదాలు మరింత ముదరకుండా సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చొరవ తీసుకుని ఇరువర్గాలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యుల తో పాటు మానవ హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేశా గానీ అశోక్ గౌడ్. డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్. మహబూబాబాద్ జిల్లా జిల్లా కమిటీ సభ్యులు నర్కుటి రామరాజు. సెక్రెటరీ యాసారపు భాస్కర్. జాయింట్ సెక్రెటరీ కుతాటి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# యువతే భారతదేశ సంపద



**మందమర్రి -16ఆగస్ట్ (మహాప్రభ )** యువతే భారతదేశానికి భవిష్యత్ సంపద అని యువశక్తిని సద్వినియోగం చేసుకొని భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ కోడిపాక కృష్ణ భాస్కర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని లక్ష్మీ భవాని గార్డెన్స్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశానికి గొప్ప ఆస్తి యువశక్తి అని యువశక్తిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చన్నారు. యువతలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువశక్తి సమ్మేళనాలు నిర్వహించి వారిలో దేశభక్తిని పెంపొందించేందుకు యువ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామ న్నారు. దేశం పట్ల భక్తి భావాన్ని కలిగి ఉండి పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత,గో సంరక్షణకు కృషిచేసి మన సనాతన ధర్మాలను,ఆచార వ్యవహారా లను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర విస్తారక్ రజనీకర్, డాక్టర్ కౌండిల్య,కామాఖ్య దేవాలయ అర్చకులు సతీష్ భవానీ,సహ ప్రాంత గ్రామ వికాస సహ సంయోజక వేంపల్లి ప్రతాప్,నగర కార్యవాహ ఉప్పుట్ల పోచం,ధర్మ జాగరణ పూర్తి సమయ ప్రచారక్ అరుణ్ కుమార్, ఖండ ప్రముఖ ఆకుదారి లక్ష్మీనారాయణ,సంఘ కార్యకర్తలు రామటింకి పోశం,రామటెంకి దుర్గరాజు,వాసాల కుమార్,చిలుక జనార్ధన్, పోతరవేణి సదానందం, చెలిమేటి చంద్రమౌళి, దుస్స రాజన్న, జమాల్పురి సత్తన్న, ఆవుల శ్రావణ్ కుమార్, పూర్ణచందర్,దివి దీక్షితులు,సంజీవరావు, శివ,తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి

-దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజాప్రతినిధులు



**ఆగస్టు 16 మహాప్రభ దేవరకద్ర** నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం పలమర్రి గ్రామంలోని ఎన్నగుట్ట వద్ద నిర్వహించిన ఏటీసీ కాలేజ్ భూమిపూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి విచ్చేసిన సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో మంత్రిని కలిసిన యుగంధర్ రెడ్డి, నియోజకవర్గంలో విద్య, అభివృద్ధి, మౌలిక వసతులు మరియు ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై స్నేహపూర్వకంగా మాట్లాడారు. ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత మెరుగైన అవకాశాలను అందించాలనే ఆకాంక్షను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. విద్యా సంస్థల అభివృద్ధితో యువతకు నాణ్యమైన విద్య, మెరుగైన భవిష్యత్తుకు బాటలు పడతాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే దేవరకద్ర నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని యుగంధర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి కోసం కలిసికట్టుగా అడుగులు... దేవరకద్ర ప్రగతి కోసం నిరంతర కృషి!

## ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్న మందడి సరోజ్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 16 మహాప్రభ** చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలో వడ్డె మాసన్న స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం, హోమం కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన హోమ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వడ్డె మాసన్న కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, వారి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. భక్తి భావంతో సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది.

## ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిరుమర్తి




**రామన్నపేట -16ఆగస్ట్ (మహాప్రభ )** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించిన శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం దాతల సహకారంతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పాల్గొన్నవారు, ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, సీనియర్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మంటి లింగస్వామి, చిన్న పాక శ్రీనివాస్, బందెల రాములు, బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, బద్దులరమేష్ యాదవ్, పోషబోయిన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**చిట్యాల,-16ఆగస్ట్ (మహాప్రభ )** చిట్యాల పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం. విజయ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జి. పాండు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సురేష్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యాదయ్య జాతీయ జెండాలను ఎగురవేశారు. బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఉప్పల గురులింగం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, ఎస్ఐ బీరెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

# దేవరకద్రలో అభివృద్ధికి మరో చారిత్రాత్మక అడుగు

- రూ.44 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు శంకుస్థాపన

-దేవరకద్ర నియోజకవర్గంలో యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలకు కొత్త ద్వారాలు

-మంత్రి వివేక్ వెంకటస్వామి





**చిన్న చింతకుంట మండలం -16ఆగస్ట్ (మహాప్రభ )** దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతమైంది. చిన్నచింతకుంట మండలంలోని లాల్‌కోట--నెల్లికొండి గ్రామాల మధ్య ఎర్రగట్టు (పల్లమరి) వద్ద రూ.44 కోట్ల భారీ నిధులతో ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏ టి సి కు రాష్ట్ర లేబర్, ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, మైనింగ్ అండ్ జువాలజీ శాఖల మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించడమే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం విద్య మాత్రమే కాకుండా సాంకేతిక నైపుణ్యం, పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగానికి తగిన సామర్థ్యం యువతకు ఎంతో అవసరమన్నారు. రూ.44 కోట్లతో నిర్మించనున్న ఈ ఏటీసీ ద్వారా స్థానిక యువతకు ఆధునిక సాంకేతిక రంగాల్లో నాణ్యమైన శిక్షణ అందడంతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు మరింత చేరువయ్యే వేదిక ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

## బోనాల జాతరతో పులకించిన పెద్దవంగర

-అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**పెద్దవంగర ఆగస్టు 16 (మహాప్రభ)** మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. మంగళహారతులు, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో పండుగ శోభ నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

## సంస్థాన్ నారాయణపురంలో ఘనంగా శ్రావణమాస తొలి బోనాలు

- పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**మునుగోడు -16ఆగస్ట్ (మహాప్రభ )** సంస్థాన్ నారాయణపురం, మండల కేంద్రంలోని శాలివాహన (కుమ్మరి) వాడలో శ్రావణమాస తొలి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శాలివాహన సంఘం అధ్యక్షులు చిలువూరు (లారీ) బిక్షం ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల ఊరేగింపు కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళలతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆమె మాట్లాడుతూ.. శ్రావణమాసం పురస్కరించుకుని తొలి బోనాలను సమర్పించిన గ్రామ కుమ్మరి సంఘం, గంగపుత్ర సంఘం నాయకులకు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ఎస్సై సీత్య పాండు, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, శాలివాహన సంఘం నాయకులు, భక్తులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ రోజు కలెక్టరేట్లో, ప్రజావాణి కార్యక్రమం రద్దు.

-ప్రజావాణి హాల్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

-ఆర్డీవో ,తాసిల్దార్ కార్యాలయాల్లో యధావిధిగా .ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ.

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జిల్లా -16ఆగస్ట్ (మహాప్రభ )** ఈ రోజు కలెక్టరేట్లో, ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని ప్రజావాణి హాల్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉంటారని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డీవో ,తాసిల్దార్ కార్యాలయాల్లో యధావిధిగా .ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ ఉంటుందన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ నందు 17.08.2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు. మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు . అధికారులందరూ వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉన్నందున రేపు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. మండల ప్రజావాణి యధావిదంగా కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు

## గరుడ యూపీవీసీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ ఆగస్టు 16( మహాప్రభ )** కొండమల్లేపల్లి మండలం గుడితండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నేనావత్ శ్రీధర్ ఇంజాపూర్--తొర్రూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ గరుడ యూపీవీసీ"షాప్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ షాప్ నిర్వాహకుడు నేనావత్ శ్రీధర్ కి శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపారాన్ని విజయవంతంగా అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మూడవత్ నాగరాజు, కొర్ర శ్రీను, మూడావత్ భాస్కర్, నేనావత్ రాజు, నేనావత్ మోహన్, సీతారామ్ నాయక్, నేనావత్ పాండు, ఆంగోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే..



**దేవరకొండ ఆగస్టు 16( మహాప్రభ** ఘట్టునెమలిపూర్ గ్రామానికి చెందిన "గుడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్" ఉల్లగొండ నరేందర్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. హైదరాబాద్, తుర్కయంజాల్, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డులోని అరుణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఉల్లగొండ నరేందర్--అనిత ను ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. నూతన జీవితంలో అడుగుపెడుతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు కసిరెడ్డి జయంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు




**హైదరాబాద్,-16ఆగస్ట్ (మహాప్రభ )** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ఐక్యత, అభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అధ్యాపకులు మమ్మద్ సల్మాన్, మహమ్మద్ సిద్ధిక్, మమ్మద్ షఫీ ఉల్లా ఇమాన్, మహమ్మద్ సమీర్ ఆలం, మిస్సెస్ ఇమ్రానా ఫాతిమా, సమీరా ఫాతిమా, టీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# బిజినెస్

## ఏపీలో మరో 5-6 నెలల్లో బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు

**- క్షేత్రస్థాయి పరీక్షలు విజయవంతం.. నిర్దేశిత గడువులో ప్రారంభానికి సన్నాహాలు**




**విజయవాడ**

ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్‌లో మరో ఐదు నుంచి ఆరు నెలల్లో 5జీ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని బీఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 5జీ సేవలకు సంబంధించిన క్షేత్రస్థాయి పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, నిర్దేశించిన గడువులోనే వినియోగదారులకు 5జీ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 6,850 4జీ టవర్లు, 15,000 బీటీఎస్‌లు (బేస్ ట్రాన్సీవర్ స్టేషన్లు) పనిచేస్తున్నాయని వివరించారు. అలాగే ఇప్పటివరకు 2,641 సుదూర గ్రామాలకు 4జీ సేవలను విజయవంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందని, 5జీ సేవల ప్రారంభంతో వినియోగదారులకు అధిక వేగంతో కూడిన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో టెలికాం రంగ అభివృద్ధికి బీఎస్ఎన్ఎల్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్లలో దాగివున్న 5 అద్భుత ఫీచర్లు.. మీకు తెలుసా?

**ప్రయాణాన్ని మరింత స్మార్ట్‌గా మార్చే టెక్నాలజీలు**

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ స్కూటర్ల వినియోగం వేగంగా పెరుగుతోంది. పెట్రోల్ ధరల పెరుగుదల, పర్యావరణ పరిరక్షణపై పెరుగుతున్న అవగాహన, తక్కువ నిర్వహణ ఖర్చులు వంటి కారణాలతో యువతతో పాటు ఉద్యోగులు, కుటుంబాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే చాలా మంది రైడర్లు తమ స్కూటర్‌లో ఉన్న ఆధునిక ఫీచర్లను పూర్తిగా వినియోగించుకోవడం లేదనే విషయం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న అనేక ఎలక్ట్రిక్ స్కూటర్లు స్మార్ట్ టెక్నాలజీతో వస్తున్నప్పటికీ, వాటిలోని కొన్ని కీలక ఫీచర్లు చాలామందికి తెలియకుండానే మిగిలిపోతున్నాయి.

**1. రివర్స్ మోడ్ -- పార్కింగ్‌లో పెద్ద సహాయకుడు**

ఎలక్ట్రిక్ స్కూటర్లలో అత్యంత ఉపయోగకరమైన ఫీచర్లలో రివర్స్ మోడ్ ఒకటి. ఇరుకైన పార్కింగ్ ప్రదేశాలు లేదా ఎత్తైన ప్రాంతాల్లో స్కూటర్‌ను వెనక్కి తీసుకురావడం కొన్నిసార్లు కష్టంగా మారుతుంది. అలాంటి సందర్భాల్లో రివర్స్ మోడ్ బటన్‌ను ఉపయోగించడం ద్వారా స్కూటర్ నెమ్మదిగా వెనక్కి కదులుతుంది. దీంతో శారీరక శ్రమ తగ్గి వాహన నియంత్రణ కూడా సులభమవుతుంది.

**2. రీజనరేటివ్ బ్రేకింగ్ -- బ్యాటరీకి అదనపు శక్తి**

బ్రేక్ వేసిన ప్రతిసారి కొంత శక్తిని తిరిగి బ్యాటరీలోకి పంపే సాంకేతికతనే రీజనరేటివ్ బ్రేకింగ్ అంటారు. ఈ ఫీచర్ వల్ల బ్యాటరీ సామర్థ్యం కొద్దిగా పెరగడమే కాకుండా ప్రయాణ దూరం కూడా మెరుగుపడుతుంది. నగరాల్లో తరచుగా బ్రేకులు వేయాల్సి వచ్చే పరిస్థితుల్లో



ఇది మరింత ఉపయోగపడుతుంది.

**3. క్రూయిజ్ కంట్రోల్ -- సౌకర్యవంతమైన ప్రయాణం**

దీర్ఘ దూర ప్రయాణాల్లో ఒకే వేగంతో నిరంతరం వెళ్లాల్సి వచ్చినప్పుడు క్రూయిజ్ కంట్రోల్ ఫీచర్ ఉపయోగపడుతుంది. ఒక నిర్దిష్ట వేగాన్ని సెట్ చేస్తే యాక్సిలేటర్‌ను నిరంతరం పట్టుకోవాల్సిన అవసరం ఉండదు. దీంతో రైడర్ అలసట తగ్గి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది.

**4. జియో-ఫెన్సింగ్, లొకేషన్ ట్రాకింగ్ -- భద్రతకు భరోసా**

స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా స్కూటర్ ఎక్కడ ఉందో తెలుసుకునే అవకాశం లొకేషన్ ట్రాకింగ్ ద్వారా లభిస్తుంది. అలాగే జియో-ఫెన్సింగ్ ఫీచర్ సహాయంతో ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని నిర్ణయించి, ఆ పరిధిని స్కూటర్ దాటితే వెంటనే మొబైల్‌కు అలర్ట్ వస్తుంది. వాహన భద్రత పరంగా ఈ ఫీచర్లు ఎంతో కీలకంగా మారుతున్నాయి.

**5. కీలెస్ స్టార్ట్, ఫాలో-మీ-హోమ్ లైట్స్ -- ఆధునిక సౌకర్యాలు**

కీలెస్ స్టార్ట్ ఫీచర్ ద్వారా ఫిజికల్ కీ అవసరం లేకుండానే స్కూటర్‌ను ఆన్ చేయవచ్చు. స్మార్ట్ కీ లేదా మొబైల్ యాప్ సహాయంతో వాహనం ప్రారంభమవుతుంది. ఇక ఫాలో-మీ-హోమ్ లైట్స్ ఫీచర్ రాత్రి వేళల్లో ఎంతో ఉపయోగపడుతుంది. స్కూటర్ ఆఫ్ చేసిన తర్వాత కూడా కొద్దిసేపు హెడ్‌లైట్లు వెలుగుతుండటంతో ఇంటి గుమ్మం వరకు సురక్షితంగా నడుచుకుంటూ వెళ్లేందుకు సహాయపడుతుంది.

**మీ స్కూటర్‌లో ఈ ఫీచర్లు ఉన్నాయా?**

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అనేక ఎలక్ట్రిక్ స్కూటర్లలో ఈ ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. అయితే మోడల్‌ను బట్టి వాటి పేర్లు లేదా వినియోగ విధానం మారవచ్చు. మీ స్కూటర్‌లో ఈ సదుపాయాలు ఉన్నాయో లేదో తెలుసుకోవాలంటే యూజర్ మాన్యువల్‌ను పరిశీలించడం, సంబంధిత మొబైల్ యాప్‌ను చెక్ చేయడం లేదా డిస్‌ప్లే సెట్టింగ్స్‌ను పరిశీలించడం మంచిది. అవసరమైతే సర్వీస్ సెంటర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

ఎలక్ట్రిక్ స్కూటర్లు కేవలం ఇంధన ఆదా చేసే వాహనాలే కాకుండా, ఆధునిక సాంకేతికతతో ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చే స్మార్ట్ మొబిలిటీ పరిష్కారాలుగా మారుతున్నాయి.

## గుంటూరు మిర్చిని తిరస్కరించిన శ్రీలంక

శ్రీలంక అధికారులు గుంటూరు మిర్చి కంటైనర్లను తిరస్కరించారు. అఫ్లోటాక్సిన్, అధిక తేమ శాతం కారణంగా మిర్చి నాణ్యత దెబ్బతిన్నట్లు గుర్తించారు. తేమ ఎక్కువై ఫంగస్ ఏర్పడటంతో మిర్చి నాణ్యత తగ్గిందని అధికారులు తెలిపారు. మిర్చిని వెనక్కి తీసుకెళ్లాలని ఎగుమతి వ్యాపారులకు శ్రీలంక అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం మిర్చి ఎగుమతిదారులు శ్రీలంక అధికారులతో చర్చలు జరుపుతున్నారు. రెండు నెలల క్రితం చైనా కూడా గుంటూరు నుంచి ఎగుమతి చేసిన మూడు కంటైనర్ల మిర్చిని తిరస్కరించింది. ఇటీవల శ్రీలంక మిర్చి నాణ్యత నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది.



## ఫాతిమాకు మళ్లీ పగ్గాలు.. ఆసియా కప్ కోసం పాకిస్థాన్ స్క్వాడ్ ఇదే..!

మహిళల ఆసియా కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇటీవల శ్రీలంక పర్యటనకు దూరమైన ఫాతిమా సనా కు కెప్టెన్సీ అప్పగిస్తూ 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు సెలెక్టర్లు. దుబాయ్‌లో ఆగస్టు 28 నుంచి మొదలయ్యే ఈ టోర్నీలో సీనియర్లు మునీబా అలీ, గుల్ ఫిరోజ్, తుబా హసన్ కీలకం కానున్నారు. అలానే సెప్టెంబర్‌లో మొదలయ్యే ఆసియా క్రీడల్లో కూడా పాక్ బృందానికి ఫాతిమానే సారథ్యం వహించనుంది.ది హండ్రెడ్ లీగ్' కోసం శ్రీలంక పర్యటనకు దూరమైన ఫాతిమా సనా తిరిగి కెప్టెన్సీ చేపట్టనుంది. ఆసియా కప్, ఆసియా క్రీడల్లో పాక్ మహిళల జట్టును నడిపించనుందీ పేస్ ఆల్‌రౌండర్. ఆసియా కప్‌తో పాటు ఆసియా క్రీడల కోసం ఆదివారం పాక్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. అహేషా జఫర్, గుల్ ఫెరోజా, మునీబా అలీ, నష్ర సంధు, షవాల్ జుల్ఫికర్‌లు.. రెండు టోర్నీలకు ఎంపికయ్యారు. ఇక ఆసియా కప్ కోసం నలుగురిని, ఆసియా క్రీడల కోసం ఐదుగురిని రిజర్వ్ ప్లేయర్లుగా



తీసుకుంది పీసీబీ.

ఆసియా కప్ స్క్వాడ్ : ఫాతిమా సనా(కెప్టెన్), అయేషా జఫర్, ఎమాన్ నసీర్, ఎమన్ ఫాతిమా, గుల్ ఫెరోజా, మొమినా రియాసత్, మునీబా అలీ(వికెట్ కీపర్), నజిహ అల్వీ, నష్రా సంధు, సదియా ఇక్బాల్, సైరా జబీన్, షవాల్ జుల్ఫికర్, తుబా హసన్, ఉమ్ ఎ హనీ, వహీదా అక్తర్.

రిజర్వ్ ప్లేయర్లు -- తస్మియా రుబాబ్, హుమ్నా బిలాల్, మహమ్ అనీస్, సదాఫ్ షమాస్.

ఆసియా గేమ్స్ స్క్వాడ్ : ఫాతిమా సనా(కెప్టెన్), అలియా రియాజ్, అయేషా జఫర్, ఎమాన్ నసీర్, ఈమాన్ ఫాతిమా, గుల్ ఫెరోజా, హుమ్నా బిలాల్, మమోనా రియాసత్, మునీబా అలీ(వికెట్ కీపర్), నష్రా సంధు, సైరా జబీన్, షవాల్ జుల్ఫికర్, తస్మియా రుబాబ్, ఉమ్ ఎ హనీ.

రిజర్వ్ ప్లేయర్లు -- నటాలియా పర్వేజ్, వహీదా అక్తర్, సదియా ఇక్బాల్, సైదా అరూబ్ షా, రమీన్ షమీమ్.

## ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ చారిత్రక విజయం.. తొలిసారి గెలిచి సంచలనం

ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ తొలిసారి టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసి బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. 40 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్‌కు ఇది అత్యంత చిరస్మరణీయ గెలుపుగా నిలిచింది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌట్ కావడంతో బంగ్లాదేశ్ ముందు 57 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. నాలుగో రోజు రెండో సెషన్‌లోనే బంగ్లా ఆ లక్ష్యాన్ని ఛేదించింది. మొమినుల్ హక్ 30, షాద్మాన్ ఇస్లామ్ 25 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు.

మెహదీ, హసన్ మహ్మూద్ అద్భుత ప్రదర్శన బంగ్లాదేశ్ విజయంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారు. మెహదీ హసన్ మిరాజ్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు. మ్యాచ్‌లో బ్యాటింగ్‌లోనూ 65



పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో పేసర్ హసన్ మహ్మూద్ మ్యాచ్‌లో 9 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అతడికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

గ్రీన్ సెంచరీ చేసినా..

ఆస్ట్రేలియా తరఫున కామెరాన్ గ్రీన్ పోరాడాడు. దాదాపు ఐదు గంటల పాటు క్రీజులో నిలిచిన అతడు సొంతగడ్డపై తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. అయితే అతడి పోరాటం ఆస్ట్రేలియాను ఓటమి నుంచి కాపాడలేకపోయింది. హసన్ మహ్మూద్ బౌలింగ్‌లో గ్రీన్ బౌల్డ్ కావడంతో ఆస్ట్రేలియా చివరి ఆశలు కూడా ఆవిరయ్యాయి.

బంగ్లాదేశ్‌కు అరుదైన ఘనత ఆస్ట్రేలియా గత 23 టెస్టుల్లో 18 విజయాలతో బలమైన జట్టుగా కొనసాగుతోంది. మరోవైపు విదేశీ గడ్డపై బంగ్లాదేశ్ రికార్డు అంతంతమాత్రంగానే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపైనే 9 వికెట్ల తేడాతో ఓడించడం బంగ్లా క్రికెట్‌లో ప్రత్యేక ఘట్టంగా మారింది. ఆస్ట్రేలియాలో టెస్టు విజయం సాధించాలన్న బంగ్లాదేశ్ కల ఎట్టకేలకు నిజమైంది. ఈ చారిత్రక విజయంతో రెండు జట్ల మధ్య జరగనున్న రెండో టెస్టుపై ఆసక్తి మరింత పెరిగింది.

# స్పోర్ట్స్

## అర్ధ శతకంతో మెరిసిన జురెల్.. టీమిండియా భారీ స్కోర్..!




గాలే టెస్టులో తొలి రోజే పటిష్ఠ స్థితిలో నిలిచిన భారత జట్టు రెండో రోజు తడబడింది. దేవ్‌దత్ పడిక్కల్(167) భారీశతకంతో మెరిసినా.. మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. వర్షం ప్రభావంతో శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే.. టీ సెషన్‌లో ధ్రువ్ జురెల్(51), మానవ్ సుతార్(24)లు విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో పేసర్ ప్రభాత్ జయసూర్య(4-109) వరసగా వికెట్లు తీయడంతో భారత్ ఆలౌట్ అంచున నిలిచింది.తొలి టెస్టులో భారీ స్కోర్ దిశగా సాగుతున్న భారత జట్టు రెండో రోజు దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ కీలక ప్లేయర్లు ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(51) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు.అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(13) విఫలమైనా.. జురెల్ ఆచితూచి ఆడాడు. లహిరు కుమార ఓవర్లో మానవ్ సుతార్(24) బౌండరీతో స్కోర్ నాలుగొందలు దాటింది. అర్ధ శతకం సాధించిన జురెల్‌ను ప్రభాత్ జయసూర్య కాసేపటికే సుతార్‌ను డగౌట్ చేర్చాడు. సిరాజ్ త్వరగా వెనుదిరిగినా కుల్దీప్ యాదవ్(12 నాటౌట్) పట్టుదలగా ఆడాడు. ప్రసిధ్ కృష్ణ(1 నాటౌట్) కూడా వికెట్ కాచుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి భారత్ 460 పరుగులు చేసింది.

# మహేంద్రగిరి వారాహి నుంచి బ్రహ్మానందం పాత్ర పరిచయం.. ఫస్ట్ లుక్ విడుదల!





అక్కినేని సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. వారాహి అమ్మవారి దివ్య శక్తి, పురాతన నమ్మకాలు, అంతుచిక్కని రహస్యాల నేపథ్యంలో ఈ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. ఈ చిత్రంలో టాలీవుడ్ లెజెండరీ నటుడు, 'హాస్య బ్రహ్మ' బ్రహ్మానందం గారు ఒక విలక్షణమైన మరియు ఎంతో ప్రాముఖ్యత ఉన్న 'బ్రహ్మ' పాత్రలో కనిపించనున్నారు.ఈ నేపథ్యంలో చిత్రబృందం ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఆయన ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారని, ఆయన పాత్ర చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. సుమంత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై కాలిపు మధు, లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.



## చీరలో తళుక్కుమన్న త్రిష..

# బాక్సాఫీస్ వద్ద సూర్య రికార్డుల మోత..

### రెండు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్'!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను సాధించి అరుదైన రికార్డును సృష్టించింది.ఈ చిత్రంలో సూర్య సరసన మమిత బైజు హీరోయిన్‌గా నటించగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై సూర్య సృష్టించిన ఈ సునామీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం థియేటర్ల వద్ద 'బ్లాక్‌బస్టర్ విశ్వనాథ్ అండ్ సన్స్' జోరు కొనసాగుతుండటంతో చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోయింది. త్వరలోనే ఈ సినిమా మరిన్ని రికార్డులను బ్రేక్ చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎంత ద్వేషిస్తే అంతగా ప్రేమిస్తా!



ఇటీవల జరిగిన బోనాల వేడుకలో కథానాయిక ఫరియా అబ్దుల్లా సందడి చేసింది. అమ్మవారికి బంగారు బోనం సమర్పించడంతో పాటు పోతరాజుతో కలిసి ఆమె హుషారుగా నృత్యాలు చేసింది. ఈ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మత విశ్వాసం వేరైనా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై ఆమెకున్న గౌరవం పట్ల సోషల్‌మీడియా వేదికగా ప్రశంసలు వెల్లువెత్తాయి. అదే సమయంలో కొందరు ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ ట్రోలింగ్‌కు దిగారు. ఈ పరిణామాలపై స్పందిస్తూ శనివారం ఫరియాఅబ్దుల్లా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది. తన తండ్రి సంజయ్ అబ్దుల్లా జన్మతః హిందువని, తర్వాత ఆయన ఇస్లాంలోకి మారారని చెప్పింది. 'నేను మతంలో ఎప్పుడూ మంచి విషయాలనే చూశాను. నన్ను ద్వేషించేవారు, నాకు మతవిశ్వాసాలు లేవని భావించేవారు ఏమనుకున్నా సరే..వారందరికి మంచి జరగాలని కోరుకుంటున్నా. నన్ను ఎంత ద్వేషించినా సరే మీకు అంత ప్రేమను పంచుతూనే ఉంటా. నేను చెట్లలో, రాళ్లలో, ప్రతీ జీవిలో దైవత్వాన్ని చూస్తాను. ఇవన్నీ మిమ్మల్ని దేవుడి ప్రేమకు దగ్గర చేయడానికి బదులు దూరం చేస్తున్నట్లయితే మీరు గొప్ప అనుభూతిని కోల్పోతున్నారని చెప్పడానికి బాధపడుతున్నా' అంటూ వీడియోలో భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటిపర్యంతమయింది ఫరియా అబ్దుల్లా.

# బికినీ ఫొటోలతో సర్‌ప్రైజ్ ఇచ్చిన కరీనా కపూర్



బాలీవుడ్ స్టార్ హీరో, 'దేవర' విలన్ సైఫ్ అలీ ఖాన్ ఆగస్టు 16న తన 56వ పుట్టినరోజును జరుపుకున్నారు. సోషల్ మీడియాకు సైఫ్ దూరంగా ఉన్నప్పటికీ.. ఆయనకు సంబంధించిన వ్యక్తిగత విషయాలను భార్య, స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంటారు. ఈసారి కూడా సైఫ్ బర్త్‌డే సందర్భంగా కరీనా చేసిన ప్రత్యేక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సైఫ్ అలీ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా కరీనా కపూర్ తమ వెకేషన్‌కు సంబంధించిన పలు అరుదైన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సముద్ర ప్రయాణాలు, బీచ్‌లో సరదా క్షణాలు, పిల్లలతో కలిసి గడిపిన సమయం, లాంగ్ డ్రైవ్‌లు, లిఫ్ట్ ఫొటోలతో పాటు సైఫ్, కరీనా జంటగా ఉన్న పిక్స్ కూడా ఈ పోస్టులో ఉన్నాయి.ముఖ్యంగా స్విమ్‌సూట్‌లో కరీనా, వైట్ షర్ట్‌లో సైఫ్ ఉన్న ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ జంట కెమెరాకు పోజులిచ్చిన తీరు నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.సైఫ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ కరీనా రాసిన క్యాప్షన్ కూడా ప్రత్యేకంగా నిలిచింది. తన జీవిత భాగస్వామికి బర్త్‌డే విషెస్ చెబుతూ.. "నువ్వు లేకపోతే నా జీవితం ఎంత బోర్‌గా ఉండేదో!" అంటూ ప్రేమగా పేర్కొన్నారు. అంతేకాదు.. తాను షేర్ చేసిన ప్రతి ఫొటోను సైఫ్ స్వయంగా చూసి ఓకే చేసినవేనని సరదాగా వెల్లడించారు. దీంతో కరీనా పోస్ట్ అభిమానులను మరింత ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోలకు బ్యాక్‌గ్రౌండ్‌లో 2008లో వచ్చిన 'తషాన్' సినిమాలోని 'దిల్ డ్యాన్స్ మారే' పాటను కరీనా జత చేశారు. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సైఫ్, కరీనా మధ్య ప్రేమ చిగురించింది. ఆ తర్వాత వీరి ప్రేమ పెళ్లి వరకు వెళ్లి 2012 అక్టోబర్ 16న ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి బాలీవుడ్‌లో అత్యంత క్రేజీ జంటల్లో ఒకటిగా సైఫ్-కరీనా పేరు సంపాదించుకున్నారు. వీరికి తైమూర్ అలీ ఖాన్, జెహ్ అలీ ఖాన్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రస్తుతం సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఇద్దరూ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. సైఫ్.. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్న 'హైవాన్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనుండగా, సైఫ్ సరికొత్త పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న థియేటర్లలోకి రానుంది. మరోవైపు కరీనా కపూర్.. మేఘనా గుల్జార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'దాయిరా' సినిమాలో నటిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 18న విడుదల కానుంది.

# ప్రతి ఇంట్లో ఓ కావేరి!



'తండ్రీకూతుళ్ల తాలూకు బంధం, భావోద్వేగాలు ప్రపంచంలో ఎక్కడైనా ఒకేలా ఉంటాయి. అదే తరహాలో 'ఇరుముడి' సినిమా కూడా యూనివర్సల్‌గా ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని చెప్పింది చిత్ర కథానాయిక ప్రియా భవానీ శంకర్. ఆమె రవితేజతో కలిసి నటించిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా 'ఇరుముడి' ఈ నెల 21న విడుదలకానుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. శనివారం కథానాయిక ప్రియా భవానీ శంకర్ విలేకరులతో సినిమా సంగతుల్ని పంచుకుంది.ఈ సినిమాలో తాను కావేరి అనే గృహిణి పాత్రలో కనిపిస్తానని, ఆమెకు కూతురే ప్రపంచమని చెప్పింది. 'కూతుళ్లను అమితంగా ప్రేమించే కావేరిలాంటి పాత్రల్ని ప్రతి ఇంట్లో చూస్తుంటాం. ఈ పాత్ర చేయడం నిజంగా నాకో సవాలు. ముఖ్యంగా పల్లెటూరి యాసలో మాట్లాడటం కష్టంగా అనిపించింది. ఈ కథలో గొప్ప సందేశం కూడా ఉంటుంది. పిల్లలకు ఏం జరిగినా ఆ విషయాలను తల్లిదండ్రులతో షేర్ చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలనే అంశం ప్రతీ ఒక్కరిని ఆలోచింపజేస్తుంది' అని చెప్పింది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com